# ధూళి దులుపుకొనుము

రాజుల రాజైన దేవుని పిల్లలుగా పిలవబడుటకు

వారి స్థానములను పొందుకొనుటకు దేవుని పిల్లలకు పిలుపు

యెషయా 53:1-2 పై అధ్యయనము



ఎఫ్. వెనె మాక్ లియాడ్

# ధూళి దులుపుకొనుము

## SHAKE OF THE DUST

***రాజైన దేవుని పిల్లలుగా వారి స్థానములను తిరిగి***
***పొందుకొనుటకు దేవుని ప్రజలకు పిలుపు***
***యెషయా 53:1-2 పై అధ్యయనం***


రచన

**ఎఫ్. వెనె మాక్ లియోడ్,** కెనడ

Written by

*F. Wayne Mac Leod,* Canada

అనువాదం

**బ్రదర్.శ్రీను చీకట్ల,** ఇండియా

B.Min., M.A.Litt, M.Ed.,

Translated by

*Bro.Srinu Chikatla,* India

B.Min., M.A.Litt, M.Ed.,



*Free copies can be had from*

*Global Prayer Army Ministries*

Mobile : +91-9440321077

https://globalprayerarmy.org

# ధూళి దులుపుకొనుము

రచన:
**ఎఫ్. వెనె మాక్ లియోడ్,** కెనడ

అనువాదం:
**బ్రదర్.శ్రీను చీకట్ల,** ఇండియా

మొదటి ముద్రణ : జనవరి 2022

ఈ పుస్తకము అమ్మకమునకు కాదు.
(This book is not for sale)

Copyright © F. Wayne Mac Leod

టైపు & డిజైనింగ్
జెసిఎస్ టెక్నాలజీస్, ఇండియా.

*Contact for free book*
ఉచిత పుస్తకము కొరకు సంప్రదించండి

**Bro.Srinu Chikatla**
B.Min., M.A.Litt., M.Ed.,

+91-9440321077

GLOBAL Prayer Army MINISTRIES

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| | ముందుమాట | 5 |
| 1. | లెమ్ము, లెమ్ము | 7 |
| 2. | నీ  బలము ధరించుకొనుము | 17 |
| 3. | సుందర వస్త్రములు | 27 |
| 4. | ధూళి దులుపుకొనుము | 37 |
| 5. | నీ మెడకట్లు విప్పివేసుకొనుము | 47 |
| | నా త్రోవకు వెలుగు పుస్తక పంపిణీ | 55 |

# ముందుమాట

ప్రవక్తగా, ప్రజలందరితో దేవుని తరుపున మాట్లాడే సంపూర్ణమైన ఆధిక్యత యెషయాకు ఉంది. ఇదివరకు ఎవ్వరికి వెల్లడించని విషయాల ను దేవుడు యెషయాకు బయలుపరిచాడు. కొన్నిసార్లు, దేవుడు అతనితో మాట్లాడమని చెప్పిన విషయాలను ప్రజలు అంతగా పట్టించుకోలేదు. తన ముందు తరములో గాని, తన వెనుక తరములో గాని ఉన్న ప్రవక్తలు ఎదుర్కొన్నట్లే యెషయా కూడా తను ప్రకటించిన దానికి విమర్శలు, తిరస్కరణలను ఎందుర్కొన్నాడు.

ఆ కాలములో యెషయాను ప్రకటించమని చెప్పిన కఠినమైన సందేశములలో యెషయా 52:1-2 అనేది ఒక సందేషము. ఈ సందర్భంలో, దేవుడు తన ప్రజలపట్ల తనకున్న భారమును యెషయా ద్వారా తన ప్రజలకు తెలిజేసినప్పటికి, వారు దేవునికి దూరమయ్యారు. దేవుని ప్రజలగా, ఇశ్రాయేలీయులు ఆయన పిలుపును గ్రహించుటలో విఫలమయ్యారు. దేవుడు వారిని

పలుమార్లు పిలచినప్పటికి, వారు తామున్న స్థితితోనే సంతృప్తిపడిపోయేవారు.

యెషయా 52:1-2 వాఖ్య భాగములో ఉన్న దేవుని ప్రజల పిలుపును పరిగణలోనికి తీసుకొని, కొద్దిపాటి అధ్యయనము కొరకు కొంత సమయాన్ని కేటాయించాలనుకుంటున్నాను. ఇశ్రాయేలీయులతో దేవుడు మాట్లాడిన మాటలు, నేడు మనకు కూడా వర్తిస్తాయి. దేవుని ప్రజలుగా మనము ఆయన ఉద్దేశ్యాని ఎరిగి, ఆయన నామమునకు మహిమార్థముగా జీవించుటకును, మారుమనస్సును పొందుకొనుటకు యెషయాతో దేవుడు పలికిన ఈ మాటలు మనకు కూడా సవాలుగా ఉన్నాయని నేను నమ్ముచున్నాను.

**ఎఫ్. వెనె మాక్ లియోడ్**

# 1

# లెమ్ము, లెమ్ము

### *(1) లెమ్ము, లెమ్ము - యెషయా 52:1*

యెషయా 52:1 వాఖ్య భాగము, దేవుని ప్రజలను మేల్కొపే సవాలుతో ప్రారంభమవుతుంది. దీని అంతరార్దం ఏమిటనగా వారు నిద్రలో ఉన్నారని అర్ధం. ఈ వచనములో నిద్ర అనేది ఒక అంతరార్ధం. నిద్రకు, మరణానికి చాలా వ్యత్యాసము ఉంది. నిద్రను నుండి మేల్కొనడం అంటే మరణ నుండి తిరిగి లేవటం కాదు. యెషయా దేవుని ప్రజలను మేల్కొపే మాటలు, దేవుని ప్రజలమైన మనకు కూడా ఈ అవకాశము ఇప్పటికి ఉందని మనకు సూచిస్తు న్నాయి.

### ఈ నిద్ర యొక్క స్వభావము

ఇశ్రాయేలీయుల నిద్ర యొక్క స్వభాము ఏమయి ఉంటుంది? యెషయా ఇక్కడ చెప్పిన మేల్కొలుపు ఆత్మీయమైన మేల్కొలుపును సూచిస్తుంది. నిద్ర అనేది కావలివానికి బద్ద శత్రువు. ఈ కావాలివారు మేల్కొన్నంతసేపు, వారి చుట్టూ ఏమి జరుగు

తుందో వారు గమనించగలరు. శత్రువు వారిపై దాడి చేసినప్పుడు, వారు నగరాన్ని అప్రమత్తం చేయగలరు. నగరము కావలివారి అప్రమత్తతపైనే ఆధారపడి ఉంటుంది కనుక, వారి పనిసమయములో వారు కునుకుపాటు పడితే వారిని క్షమించకూడదు. భద్రత మరియు చుట్టూ జరుగుచున్న విషయాలు తెలుసుకొనడమనేది ఈ కావలివారు మేల్కొలుపుపైనే ఆధారపడి ఉంటుంది.

ఆత్మీయంగా ఇది అంత చిన్న విష్యం కాదు. మన శత్రువు చాలా కుటిలమైనవాడు కనుక, మన ప్రభువువైన యేసు క్రీస్తు నందు మనము ఎల్లప్పుడు మేల్కొని ఉండాలి. సాతాను మన చుట్టూ చేసే తంత్రాలకు మనము ఎంత సులభముగా లొంగిపోతూ ఉంటాము. పాపము, అసత్య బోధలు సర్వసాధారణంగా మనలను బాధలకు గురి చేస్తాయి. అయితే అది సంఘములోనికి ప్రవేశించినప్పుడు, మనము దానికి పెడ తలంపు పెడుతూ ఉంటాము.

1వ వచనములో యెషయా మాట్లాడిని నిద్ర అతి సులభమైనదే కావచ్చును. కాని ఇది ఆత్మీయ మందత్వమునకు దోహదపడుతుంది. మన చుట్టూ

ఉండే పాపము మరియు లోపాల వలన, మనము సత్క్రియలు చేయటానికి ఆశక్తి చూపలేమని నేను సూచిస్తున్నాను. చాలా మంది విశ్వాసులకు వారి సంఘంములోను, సహవాసములలోను సమస్యలున్నాయని తెలుసు, కాని వారు ఆ సమస్యలను పరిష్కరించటానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఇష్టపడరు. వారి జీవన విధానం లేదా వారి ప్రవర్తనను సరిదిద్దు కోవటానికి కావలసిన త్యాగానికి వారు సిద్ధపడి లేరు. ఈ రకమైన విశ్వాసులు వారున్నచోటనుండి బయంటకి వచ్చి, మార్చటానికి వారి సౌకర్యవంతమైన పరిదిని దాటి రావటానికి ఇష్టపడరు.

పరమగీతముల గ్రంధములో నా హృదయాన్ని తాకిన వాక్యభాగము ఒకటి ఉంది. ఈ వాక్యభాగములో ఒక యౌవనస్థుడు తన ప్రేయసి కొరకు సముద్రయానం నుండి చాలా ఆశతో వస్తాడు. కాని అతడు రాత్రి సమయానికి చేరుకొని, తనను చూడటానికి అతడు ఉదయము వరకు వేచి ఉండలేకపోతాడు. అప్పుడు అతను ఆమే తలుపు నొద్దకు వచ్చి తుపును తడతాడు. అయితే ఆ రాత్రి జరిగిన సంభాషనను వినండి.

*(2) నేను నిద్రించితినే గాని నా మనస్సు మేలుకొని యున్నది. నా సహోదరీ, నా ప్రియురాలా, నా పావురమా, నిష్కళంకురాలా, ఆలకింపుము నా తల మంచుకు తడిసినది నా వెండ్రుకలు రాత్రి కురియు చినుకులకు తడిసినవి. నాకు తలుపు తీయుమనుచు నా ప్రియుడు వాకిలి తట్టుచున్నాడు. (3) నేను వస్త్రము తీసివేసితిని నేను మరల దాని ధరింపనేల? నా పాదములు కడుగుకొంటిని నేను మరల వాటిని మురికిచేయనేల?* –పరమగీతములు 5:2-3.

తలుపు తట్టేటప్పుడు, ఈ యౌవనురాలు నిద్రిస్తూ ఉంది. అది విని, లేచి తన ప్రియుని కొరకు తలుపు తీయుటకు బయటకి వచ్చి, అయితే కొంతకాలంగా ఆమె అతనిని చూడలేదు, నేను వస్త్రాలు తీసివేసాను, నా పాదాలు కడుకొన్నాను కనుక వాటిని మరళ మురికిచేయడం ఎందుకు అని ఆమె తన ప్రియునితో చెప్పింది. నిజానికి ఆ సమయంలో ఆమె చాలా హాయిగా పడుకుని ఉంది. తలుపు తీయడమంటే, మరళ వస్త్రాలు ధరించుకోవాలి, తన కాళ్ళను మురికి చేసు కోవడమే. ఆమెకున్న ఈ స్వభావము మంచిది

కాదు. ఆమె పడక తనకు చాలా హాయిగా ఉంది. ఆత్మీయంగా చూస్తే, దేవుని రాజ్యానికి అవశర మైన త్యాగం చేయుటకు ఇష్టపడుటలేదనే సంగతిని ఈ నిద్ర రుజువు చేస్తుంది.

చివరిగా, దేవుని పట్ల మరియు ఆయన రాజ్యపట్ల సాధారణమైన ఉదాసీనతను ఈ ఆత్మీయ నిద్ర వ్యక్తంచేస్తుంది. ఆత్మీయతలో మత్తును కలిగి ఉన్నవారు, వారికి దేవుని పరిచర్యలపట్ల ఆశక్తి ఉండదు. విశ్వాసులలో ఆత్మీయత ఉండవలసిన దానికంటే, చాలా తక్కువగా ఉందని గ్రహించి యాదా మామూలుగా జీవిస్తుంటారు. ఇటువంటి వారు, తమ సంఘములో గాని, వారి వ్యక్తిగత జీవితాలలో గాని దేవుని ప్రశన్నతను అనుభవించ లేరు, అయితే ఇదీ కూడా అంత్యకాలందు సంభవించే ఒక సూచనయే. దేశము పతనమవ్వడం చూస్తూనే ఉంటారు కాని వారు ఏమాత్రం బాధపడరు. దేవుడు మనకు దూరమయిప్పటికీ, దేవుని ప్రసన్నత కొరకు వారు మొఱ్ఱ పెట్టరు. వారి జీవితాలలో, పాపపు స్వభావముతోనే మూలుగుతూ ఉంటారు గాని, ఈ పాపపు బంధకాలను తెంచుకోవటానికి తమ దేహముతో పోరాడరు. వారు బలహీనతలోను,

దిగజారిన క్రైస్తవ్యంతోను బలహీనమై, పరిశుద్ధత లేనివారై, ఆధ్యాత్మిక చింత లేనివారై, మందత్వం లోనే యదామామూలుగానే జీవిస్తారు.

## మత్తువలన సంభవించు ప్రమాధం

1వ వచనములో "లెమ్ము" అనే పదాన్ని గమనించండి. ఈ వాఖ్య భాగములో ఉన్న దేవుని ఆజ్ఞకు ఉన్న ప్రాముఖ్యతను ఈ పథం చాలా బలంగా చెబుతుంది. యెషయా 52వ ఆధ్యాయం అష్షూరీయులు మరియు ఐగుప్తీయుల చేతిలో జరిగిన గత పరాజయాలను గుర్తు చేస్తుంది.

(4) *"దేవుడైన యెహోవా తాత్కాల నివాసము చేయుటకై పూర్వకాలమున నా జనులు ఐగుప్తునకు పోయిరి. మరియు అష్షూరు నిర్నిమిత్తముగా వారిని బాధపరచెను. (5) నా జనులు ఊరకయే కొనిపోబడియున్నారు వారిని బాధపరచువారు వారిని చూచి గర్జించు చున్నారు. ఇదే యెహోవా వాక్కు దినమెల్ల నా నామము దూషింపబడుచున్నది"* యెషయా 52:4-5.

ఇశ్రాయేలీయులు ఐగుప్తీయుల ద్వారాను మరియు అష్షూరీయుల ద్వారా చెరపట్టబడమే కాకుండా దాని ఫలితంగా, వారి దేశములో, వారందరి మధ్య

దేవుని నామము “దినమెల్ల” దూషింప బడిందని కూడ ఈ వాక్యభాగము తెలియ జేస్తుంది.

ఇశ్రాయేలీయుల మత్తుకి అర్ధంలేదు. వారి చులకనతనానికి, వారి మందత్వానికి, చౌకబారు తనానికి ఫలితం వారు ఓడిపోవడమే కాదు, దేవుని నామము దినమెల్ల దూషింపబడింది. మన ఆత్మీయమైన మందత్వం వలన, మనలను రక్షించిన దేవునికి కలిగిన అవమానము ఎంత విషాదకరము. అపోస్తులుడై పౌలు రోమీయులకు తెలియజేసిన విషయాలు వినండి.

*వ్రాయబడిని ప్రకారము “మిమ్మునుబట్టియే గదా దేవుని నామము అన్యజనుల మధ్యను దూషింపబడుచున్నది?”* – రోమీయులకు 2:24

## ప్రభువైన యేసుక్రీస్తు చెప్పెను

(14) *“మీరు లోకమునకు వెలుగైయున్నారు. కొడమీదనుండు పట్టణము మరుగైయుండ నేరదు.”*

(15)*“మనుష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు కాని అది యింటనుండు వారికందరికి వెలుగిచ్చుటకై దీప స్తంభము మీదనే పెట్టుదురు.”*

(16)"మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింప నియ్యుడి." - మత్తయి 5:14-16

యేసు ప్రభువారు చెప్పిన ప్రకారము, దేవుని బిడ్డలైన మన సత్క్రియలు అన్యజనులు గమనించిట్లయితే, మన తడ్రియైన దేవుడు మహిమ పరచబడును. అందువలన, మనము మన చుట్టూ ఉన్న వారియెదుట మన జీవితంలో జరిగిన మేలులను దేవుని మహిమార్ధమై సాక్ష్యమిచ్చుటకు ఆశక్తిని కనుపరచాలి. మనము మత్తులమై ఉంటే, ప్రకాశించలేము. మన సమాజములో మంచి కార్యములను కనుపరచా లంటే, మనము మేల్కొని, సిద్దంగా ఉండాలి. అప్పుడు దేవుని మహిమ మన సిద్ధపాటుకు అను సంధానించ బడుతుంది. మనము శోధించే మంధత్వమనే మత్తును గాని, బద్దకమనే మత్తుని గాని, ఉదాసీనతనే మత్తుని ఆహ్వానించే సమయం కాదు. ద్వారము నొద్ద కావలివాని వలే, మనము నిద్రమత్తును ఎదురించాలి. మారుమనస్సును పొందుకొనటానికి దేవుడు మనలను పిలుస్తున్నాడు. "లెమ్ము, లెమ్ము" అనే దేవుని

మాటలను మనము విని, వాటిని జాగ్రత్తగా పాటించాలి. మన క్రియలనుబట్టి దేవుడు దూషించడకుండా, మన క్రియలు ఆయన మహిమార్ధంగా ఉండాలి. ఆయన రాకడ పర్యంతము, మనము ఆయన మహిమను ప్రచురపరచులాగున దేవుని కృప మనకందరికి కలుగును గాక.

## ప్రార్ధన

ప్రభువైన దేవా, యెషయా మాట్లాడిన విధముగా మీ ప్రజలమైన మేము మందత్వలో ఉన్నాము తండ్రి. మందత్వంలోను, బద్ధకంలోను, ఉదాసీనతలోను పడిపోయామని ఒప్పుకుంటు న్నాము దేవా. మమ్ములను మీకు సమర్పించుకొను సముకతను, సత్యం కొరకు ఒక బలమైన కోరికను, ఈ లోకములో మీ మహిమను మాకు దయచేయు తండ్రి. మాకు మీ చిత్తమును తెలియజేసి మా హృదయాలను మీ వైకు త్రిప్పండి. మీ మహిమలో మీరు మాకనుగ్రహించిన విశ్రాంతి నిమిత్తము మీకు వందనములు. కాని ఈ సమయములో మాకు సిద్ధపాటును, కార్యసాధనను మాకనుగ్రహించండి తండ్రి. ప్రభువా, మా దేశమును, మా సంఘములను

మరియు మా కుటుంబాలను మీ కాపుదలకొరకు మీకు అప్పగిస్తున్నాము తండ్రి. నేడు మేము జీవిస్తున్న ఈ ఆత్మీయ పోరాటంలో, మేము మీ పిలుపును గుర్తించి మేల్కొని ప్రకాశించే బాగ్యము మాకనుగ్రహించండి.

# 2

# నీ బలము ధరించుకొనుము

"సీయోనూ, లెమ్ము, లెమ్ము, నీ బలము ధరించుకొనుము" యెషయా 52:1

యెషయా 52:1 యొక్క మొదటి భాగములోనే, మన తండ్రియైన దేవుడు, తన ప్రజలను మేల్కొనమని ఆజ్ఞాపించాడు. "సీయోనూ, నీ బలము ధరించుకొనుము" అనే మరొక ఆజ్ఞను ఈ వచనంలో గమనించండి. మేల్కొను అను పిలుపునకు, నీ బలము ధరించుకొనుము అను ఆజ్ఞకు చాల దగ్గర సంబంధం ఉంది. ఈ వాక్య భాగంలో చెప్పబడినట్టు, కేవలము దేవుడు తన ప్రజలను మేల్కొల్పమనడానికి, బలము ధరించు కొనమనడానికి చెప్పిన సందర్భం కాదు. అయితే, ఈ సందర్భంగా ప్రకటన గ్రంథము 3వ అధ్యాయంలో దేవుడు సార్ధీస్ సంఘమునకు చెప్పిన గమనించాలి.

"*నీ క్రియలు నా దేవుని యెదుట సంపూర్ణమైనవిగా నాకు కనబడలేదు గనుక జాగరూకుడవై, చావనైయున్న మిగిలినవాటిని బలపరచుము*" – ప్రకటన గ్రంథము 3:2.

దేవుడు సార్డీస్ సంఘమునకు చెప్పిన మాటలను గమనించండి. చావనైయున్న మిగిలినవాటిని బలపరచుమని ఆయన వారికి ఆజ్ఞాపించెను. ఈ మేల్కొనడం అనేది చాలా అత్యవసరం. వారు అలా నిద్రలోనే ఉన్నట్లయితే, వారు అభివృద్ధి చెందుటలో బలహీనమవుతారు. వారు మేల్కొనకుండా, తగిన జాగ్రత్త తీసుకోనట్లయితే, నశించిపోతారు.

నిద్ర అనేది అంత సాధారణమైనది కాదు. అలా నిద్రిస్తూనే ఉంటే, తమ ఆత్మీయ తేజస్సును, తమ పిల్లల భవిష్యత్తును శత్రువు దొంగిలిస్తాడు. వారు ప్రశాంతముగా విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు, శత్రువు వారిపై ధాడి చేయుటలో నిమఘ్నమై ఉంటాడు. అప్పుడు వాడు, వారి మధ్య భక్తిహీనత లనే విషపూరితమైన పరిస్థితులను అతి వేగంగా వెదజల్లినప్పుడు, చాలామంది ఆ పరిస్థితులకు లోబడిపోతారు.

అపరితమైన ఆత్మలు నశించుపోతున్నాయి, చివరకు ఏర్పరచబడిన వారు సహితం వాడిగి లొంగిపోతున్నారు. భాధింపబడి, గాయబడిన వారిని రక్షంచేవారే లేరు. అయితే, ఆకశ్మిక సంఘటనలు ఎదుర్కొనే ఏర్పరచబడిన యోధులు

చాలా కొద్ధిమందే ఉన్నారు. అనేక మంది విశ్వాసులు, శత్రువు యొక్క ప్రలోభాలను నమ్మి, వారి విశ్వాసాన్ని వదిలిపెట్టి, వాడిగి లొంగి పోతున్నారు. కనుక సాతాను బంధకాలలో బంధింపడిన వారికి విశ్రాంతిలేదు. అయితే దిగజారిన విశ్వాసులను విడిపించటానికి సరిపడే యేధులు లేరు. ఈ సంధర్భంగా, ఈ పోరాటము చాలా తీవ్రముగాను, హింసాత్మకముగా మారిపోయింది. అందువలన ఈ వాక్య భాగములో ఈ విధముగా దేవుడు పిలుస్తున్నాడు. *"లెమ్ము, లెమ్ము నీ బలము ధరించుకొనుము"*.

ఇదే సందర్భంలో, వాడ దిగువ భాగమునకు వెల్లి నిద్రిస్తూ, తోటి ప్రయాణికులతో నిందించ బడిన యోనాను గుర్తు చేస్తాను.

*"అయితే యెహోవా సముద్రముమీద పెద్ద గాలి పుట్టింపగా సముద్రముందు గొప్ప తుపాను రేగి ఓడ బద్దలైపోవుగతి వచ్చెను. కాబట్టి నావికులు భయపడి, ప్రతివాడును తన తన దేవతను ప్రార్థించి, ఓడ చులకన చేయుటకై అందులోని సరకులను సముద్రములో పారవేసిరి. అప్పటికి యోనా, ఓడ దిగువ భాగమునకు పోయి పండుకొని గాఢ నిద్రపోయియుండెను."*– యోనా 1:4–5

ఆరోజు వాడ నావికులు ఎదుర్కొన్న సమస్య ద్వారా మరణం పొంచిఉన్నప్పటికి, గాఢంగా నిద్రిస్తున్న యోనా మాత్రమే జవాబుదారై యున్నాడు. ఆరోజు దేవుని పట్ల విశ్వాసములేనటువంటి ఒక అన్యుడు యోనా ను నిద్ర లేపవలసి వచ్చింది.

*"అప్పుడు ఓడనాయకుడు అతని యొద్దకు వచ్చి, ఓయీ నిద్రబోతా, నీకేమివచ్చినది? లేచి నీ దేవుని ప్రార్థించుము, మనము చావకుండ ఆ దేవుడు మనయందు కనికరించు నేమో అనెను."* –యోనా 1:6

హోషేయ దినములలో ప్రజల గురించిన మాటలు చూడండి.

*''అన్యులు అతని బలమును మింగివేసినను అది అతనికి తెలియకపోయెను; తన తలమీద నెరసిన వెండ్రుకలు కనబడుచున్నను అది అతనికి తెలియదు."* – హోషేయ 7:9.

శత్రువు చేతిలో బలహీనమై, సమస్యను గుర్తించని వారి కొరకు హొషెయా వివరిస్తున్నాడు. వారు మదత్వములో ఉండుటవలన ఆ విషయాన్ని గుర్తించలేరు. వారి వెంట్రుకలు మెరసిపోయి,

ముదుమ వచ్చు వరకు, వారు శత్రువు కభళించాడనే సంఘతిని గుర్తించలేరు. ఎదో ఒకరోజు మత్తులోనుండి బయటికి వచ్చి అద్దంలో వారు ముఖమును చూచుకుంటారు. అప్పుడు వారు వారి మునుపటి రూపను సరిపోల్చుకొని, ప్రస్తుత రూపమును బట్టి ఆశ్చర్యపోతారు. వారు ఊహించుకొనే వారి యౌవనకాలపు సౌందర్యమైన రూపమునకు బదులు జీవితంలో కలిగిన వత్తిడులు, బాధల వలన కలిగిన మోహమునందున ముడతలు, బట్టతల, నెరసిన వెంట్రుకలు కలిగాయని గ్రహిస్తారు.

దేవుని పిలుపునకు, ఆయన హెచ్చరికలకు లోబడకుండా, మన సొంత కోరికలమీద దృష్టించుకోమని వారు మొహములో కలిగిన మార్పుబట్టి గ్రహిస్తారు. ఇప్పుడు వారు అద్దం దగ్గర నిలుచొని, వారికి ఇంకొద్ది సంవత్సరములు మాత్రమే ఉన్నాయని గ్రహిస్తారు. అయినప్పటికి, దేవుడు వారికనుగ్రహించిన బలమును ధరించుకొని మేల్కొనటానికి, వారు ఆత్మీయంగా మేల్కొనరు. మరళ మేల్కొనటానికి, బలమును ధరించుకొనరు.

'మేల్కొని, బలమును ధరించనొనమని' ఆరోజు

దేవుని ప్రజల కొరకు యెషయా ప్రవచించాడు, వారు పోరాటము చేయుటకు మత్తు నుండి మేల్కొని, దేవుని పిలుపు వారి జీవితల కొరకు అనుగ్రహించినప్పటికీ, వారు ఆయన పిలుపును నెరవేర్చలేదు. వారు పోరాడటానికి కావలసిన బలము వారికుంది. బలము వారిదే, వారు దానిని ధరించుకొనగలిగితే. వాడ అడుగు భాగమున యోనా దాక్కున్నట్లు, వీరు దాక్కోనవసరం లేదు. వారి ముందున్న పోరాటము గురించి వారు భయపడనవసరం లేదు. వారు చేయవలసినదల్లా, వారు వారి పడకను మడచి చక్కగా పక్కకు పెట్టి, వారిక కావలసిన బలమును ధరించుకోవాలి. వారికి వారే బలమును ధరించుకోవాడానికి, వారికి విశ్వాసము కావాలి.

యెషయా కాలంలో జీవించిన దేవుని ప్రజలు వస్త్రహీనులుగాను, మత్తుతోను ఉండేవారు. వారు వారి బలమును ధరించుకోలేదు. వారికి అందు బాటులో ఉన్న దేవుని శక్తిలో వారు జీవించలేదు. వారు జయించువారి కంటే ఉన్నతమైన రీతిలో వారు సృజించబడ్డారు కాని వారు శత్రువుకు భయపడి తలక్రింద దిండు పెట్టుకొని నిద్రపోతూ జీవించేవారు.

"ఇట్లుండగా ఏమందుము? దేవుడు మన పక్షముననుండగా మనకు విరోధియెవడు? తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనక తీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించిన వాడు ఆయనతో పాటు సమస్తమును మన కెందుకు అనుగ్రహింపడు?" - రోమీయులకు 8:31-32

"అయినను మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియ యైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైననను, మన ప్రభువైన క్రీస్తు యేసు నందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను" రోమీయులకు 8:37-39.

మన ముందున్న శత్రువును ఎదిరించుటకు మనకు మన ప్రభువైన క్రీస్తు యేసునందు సంపూర్ణ శక్తి కలదు. ఈ వాక్య భాగములో యెషయా బోధించిన విషయాన్ని పరిశీలన చేద్దాము.

మత్తునుండి మేల్కొంటేనే తప్ప మన ముందున్న శోధలను ఎదుర్కొనుటకు ఇదివరకే మనకు కలిగిన బలమును అనుభవించలేదు, ఆయన మనకాజ్ఞాపించిన పోరాటమును పోరాడుటకు, మనము బలము ధరించు కొనవలెను. ఆయన యొద్దకు వచ్చిన వారికందరికి అనుగ్రహించిన బలమును ధరించుకొటకు కావలసిన విశ్వాసము ను దేవుడు మనకను గ్రహించును గాక.

## ప్రార్థన

తండ్రియైన ప్రభువా, మా ముందున్న పోరాటమును పోరాడుటకు మీరు మాకను గ్రహించిన బలముకై మీకు వందనాలు. మీయందున్న బలమును పొందుకొని, శత్రువుని జయించగలమని మేము గ్రహించియున్నాము. పోరాడుటకు కావలసిన విశ్వాసపు కవచమును మీరు మాకనుగ్రహించారు. పోరాడుటకు మీరు మాకు అనుగ్రహించిన విశ్వాసమపు కవచమును మేము ధరించి, పోరాట ప్రయత్నము చేయలేదని మేము ఒప్పుకుంటున్నాము తండ్రి. పోరాటములో భయపడుటకు బదులు మా విశ్వాసపు కవచమును ధరించి మరణించేంత వరకు పోరాడతాము. దేవా, మా ముందుంచబడిన పోరాటమును మేము

పోరాడుటకు మాకు ఈ విశ్వాసపు కవచమును మీరు అను గ్రహించారు. మీ సంఘమును కాపాడుకొనుటకును మీరు మాకు అనుగ్రహించిన విశ్వాసపు ఖడ్గమును ఉపయోగించుటకు కావలసిన ధైర్యాన్ని మాకనుగ్రహించండి. మీరు మాకనుగ్రహించిన కవఛమును మేము ధరించవచ్చునా? పలుమార్లు శత్రువుని ఎదుర్కొని దాని వలలో చిక్కుకొని పతనమైనందుకు మమ్ములను క్షమించండి. పోరాడుటకు మేము బలహీనులము గనుక, మీరు మాకు బలమును అనగ్రహించారు. మా స్వజ్ఞానము, మా బలము మీద మేము ఆధార పడకుండా, మీరు మాకనుగ్రహించిన శక్తియందు విశ్వసించు కృపను మాకనుగ్రహించండి. మా శక్తికొలది, మేము బలము పొందకొనుటను మాకు కృప చూపండి. మీవారందరికి మీరు అనుగ్రహించిన వనరులను ఎలా పొందుకోవాలో మాకు నేర్పించండి.

# 3

# సుందర వస్త్రములు

*"సీయోనూ, లెమ్ము, లెమ్ము, నీ బలము ధరించు కొనుము పరిశుద్ధ పట్టణమైన యెరూషలేమా, నీ సుందర వస్త్రములను ధరించు కొనుము ఇక మీదట సున్నతి పొందని వాడొకడైనను అపవిత్రు డొకడైనను నీ లోపలికి రాడు."* యెషయా 52:1

యెషయా 52:1వ వచనములో, దేవుడు తన ప్రజలను తన బలమును ధరించుకొని మేల్కొనమని ఆజ్ఞాపిస్తున్నాడు. "సుందర వస్త్రమును" ధరించుకోమని, పరిశ్ధు పట్టణమైన యెరూషలేమును దేవుడు పిలుస్తున్నాడనే సంగతిని గమనించండి. యెరూషలేము పరిశుద్ధపట్టణమనే వాస్తవానికి, "సుందర వస్త్రము"నకు మధ్య ఉన్న సంబంధాన్ని గమనించండి. సున్నతి పొందని వాడొకడైనను, అవవిత్రుడొకడైనను ఇక మీదట లోపలకి రాడనే సంగతిని ఈ వచన భాగము బోధిస్తుంది.

"పరిశుద్ధత" అనే పధం సాధారణంగా, దేవునికి మాత్రమే చెందటానికి అనువదించబడింది.

అలాగునే, ఈ పదం దేవుని సన్నిదికి కూడా వర్తిస్తుంది. ఈ వచనంలో ఉన్న ఈ రెండు వాస్తవాలే. దేవుడు తన ప్రణాళికను నెరవేర్చుట కొరకు యెరూషలేముకు తన ప్రజలను దూరం చేసాడు. వారు ఆయన కొరకు జీవించాలని మరియు లోకమునకు వెలుగుగా ఉండాలనేది దేవుని ప్రణాళిక. ఆయన తన ప్రసన్నతను జనముల మధ్య ప్రచురపరిచాడు. ఇది ఒక అద్భుతమైన అవకాశమైనప్పటికీ, దీనితో పాటు ఒక గొప్ప బాధ్యతను కూడా వచ్చింది. యెషయా51:1 ప్రకారం, యెరూషలేము తన సుందర వస్త్రములను ధరించుకోవటం అనేది బాధ్యతలలో ఇది ఒకటి.

వాస్తవానికి దేవుడు తన ప్రజలను సుందర వస్త్రమును ధరించుకొనమని పరిద్ధతతో ఉంటే, సున్నతి పొందని వాడొకడైనను అపవిత్రు డొకడైనను లోపలికి రాకూడదు అనేది ఎల్లవేళల ఆయన ఆజ్ఞ అయి ఉన్నదనే సంగతిని మనము గ్రహించాలి. వారిని పరిశుద్ధతతో జీవించమని ఆజ్ఞాపించాడు, కాని వారు ఆయునకు వ్యతిరేకముగా అపవిత్రంలో జీవించారు.

సుందర వస్త్రము దేవునికి సాదృశ్యము? గా

ఉన్నది అనే ప్రశ్నను వేసుకోవాలి: సమాధానము కొరకు, యెషయా 61:3 లో యెషయా పలికిన మాటలను పరిగణలోనికి తీసుకోవాలి.

*“సీయోనులో దు:ఖించువారికి ఉల్లాస వస్త్రములు ధరింపజేయుటకు బూడిదెకు ప్రతిగా పూదండను దు:ఖునకు ప్రతిగా ఆనందతైలమును భారభరిత మైన ఆత్మకు ప్రతిగా స్తుతి వస్త్రమును వారికిచ్చు టకును ఆయన నన్ను పంపి యున్నాడు. యెహోవా తన్ను మహిమపరచు కొనునట్లు నీతి అను మస్తకి వృక్షములనియు యెహోవా నాటిన చెట్లనియు వారికి పేరు పెట్టబడును”* – యెషయా61:3

బూడిదెకు ప్రతిగా పూదండను, దు:ఖమునకు ప్రతిగా ఆనందమును, భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతివస్త్రమును దేవుడు అనుగ్రహిస్తాడు కాబట్టి నీతి అను మస్తకి వృక్షములుగా పిలువబడుదమని యెషయా ప్రవక్త మనకు బోధిస్తున్నాడు. ఆత్మీయ అర్ధం ఏమనగా, బూడిద అనే అవమానము, పాపమును తన మొహము నుండి తీసివేసి సుందరమైన నీతి, క్షమాపణ అనే ఉల్లాస వస్త్రములను ధరింపజేయును అని బావము మరియు ఆయన తన ఆత్మ తైలముతో

అభిషేకించి, కృతజ్ఞత మరియు స్తుతించే హృదయాన్ని అనుగ్రహిస్తాడు. నీతి, ఘనత, క్షమాపణ అనే వస్త్రములు ధరింపజేయును అనే బావము.

అపొస్తులుడైన యోహాను ఈ ఉల్లాస వస్త్రము కొరకు బోధించినప్పటి మాటలను పరిశీలిస్తే మనకు మరింత అవగాహన కలుగుతుంది.

*(7)"ఆయనను స్తుతించుడి, గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చింది, ఆయన భార్య తన్నుతాను సిద్ధపరచుకొని యున్నది; గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమ పరచెదమని చెప్పగా వింటిని.*
*(8) మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్య బడెను; అని పరిశుద్ధుల నీతిక్రియలు"* - ప్రకటన 19:7-8

క్రీస్తు కొరకు సంఘమును ఒక పెండ్లి కుమార్తెగా తన వివాహమునకు సిద్ధమవుచున్నట్లు యోహాను వివరిస్తున్నాడు. ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలతో ఆమె ధరింపజేయబడింది. ఈ నిర్మళములునైన సన్నపు నారబట్టలను పరిశు

ద్ధుల నీతి క్రియలుగా యోహాను అభివర్ణిస్తున్నాడు. వాస్తవానికి, ఈ క్రియలు యేసుక్రీస్తు అనుగ్రహించిన నీతి క్రియులు.

యెషయా 52:1 లో జరిగిన విషయాన్ని పరిగణించాలి. ఆత్మీయమైన మందత్వనుండి మేల్కొని, ఆయన అనుగ్రహించిన బలమును ధరించుకొనమని దేవుడు తన ప్రజలకు ఉపదేశిస్తున్నాడు. ఇశ్రాయేలీయులు ఆయన బలమును ధరించుకొనకుండా, నీతి, ఘనత, క్షమాపణ అను సుందర వస్త్రమును కూడా ధరించుకొనలేదు. ఇశ్రాయేలీయులు ఎన్నడూ ఈ వస్త్రమును ధరించుకోలేదు. వారు పలుమార్లు విగ్రహారాధన చేసి దేవుని ఆజ్ఞలను తృణీకరించారు. వారు దేవుని ప్రజలై ఉండి కూడా, వారి తరములో అన్యులవలె జీవించారు.

నేడు నీవు దేవుని బిడ్డవైతే, దేవుని ప్రణాళిక నిమిత్తము నీవు ప్రత్యేకించబడతావు. మన ప్రభువైన యేసు క్రీస్తు వారి త్యాగము ద్వారా క్షమించబడి, నీతిమంతునిగా తీర్చబడతావు. ఆయన పరిశుద్ధాత్మ ద్వారా నీలో నీతి అను ఫలము చిగురించబడుతుంది. దేవుని ప్రసన్నత నీలోను మరియు నీ మీద కుమ్మరించబడుతుంది.

అప్పుడు నీవు ఈ లోకములో ఉన్నవారి వలె కనబడవు. నీవు దేవుని వలన ప్రత్యేకించబడి, రాజులకు రాజైన దేవుని బిడ్డగాను, పరిశు ద్ధుడువుగాను కనబడతావు.

ఏది ఏమయినప్పటికి, ఇశ్రాయేలీయులు తమ చూట్టు ఉన్న అన్యులవలే జీవించారు. వారు విగ్రహారాధన అనే వస్త్రమును ధరించారు. వారు వారి గొనుగుడును ఒక వస్త్రము వలె ధరించారు. దుష్టత్వమనే పాత టోపి, కామకత్వ కోరికలు వారి తలపై తిష్ట వేశాయి. వారి మెడ చుట్టు, తిరుగు బాటును, ద్వంద మనసు ఒక ఉచ్చు వలె ఉ ంది. ఇశ్రాయేలియులైన దేవుని పిల్లలు ఈ విధంగా అన్యులవలె జీవించారు. వారికి, వారి మధ్య జీవించిన అన్యులకు పెద్ద తేడా లేదు. వారు జీవించాలనుకున్నది ఈ విధమైన జీవితమే. వారు దేవుని కొరకు ప్రత్యేకించబడాలనుకోలేదు. వారు అందరి అన్యులులాగునే జీవించాలను కున్నారు.

ఏది ఏమయిన, ఇక మీదట మీరు పాత మురికి గుడ్డలు ధరించకుండా "సుందర వస్త్రములు ధరించుకోమని" పాత మురికి గుడ్డలు తీసివేసి నేను మీ కొరకు నేను చేసిన సుదర వస్త్రములను

ధరించుకోమని దేవుడు తన ప్రవక్తయైన యెషయా ద్వారా, తన ప్రజలను పిలిచాడు.

ఇదివరకే శారీరకమైన ఆ పాత గుడ్డలను ధరించిన విశ్వాసులను మనమందరం కలిసాము. అనేక సంవత్సరాలుగా, వారిపట్ల కీడును తలపెట్టి వారిని, క్షమించుటకు తిరస్కరిస్తారు. కొంతమందైతే, వారి జీవితాలలోనుండి కోపమును, కామమును జయించలేరు. మన శారీరక క్రియలను, శరీరేచ్ఛలను విడిచిపెట్టి, క్షమాపణ అను వస్త్రమును ధరించుకోమని యెషయా 52:1 ద్వారా దేవుడు మనతో మాట్లాడుతున్నాడు. మన ప్రభువైన యేసుక్రీస్తు వారి మనసుతో క్షమాపణ వస్త్రమును ధరించుకో. ఆయనను తన ఆత్మ ఫలముతో నీకు వస్త్రమును ధరింపజేయనిమ్ము. ఈ పాత గుడ్డలు దేవుని బిడ్డవైన నీ గౌరవాన్ని తీసివేయడమే కాకుండా, నిన్ను ప్రత్యేకించిన ఆయనకు నిన్ను దూరము చేసి నేరస్థునిగా నిలబెడతాయి.

వారు దేవునిచే ఎన్నుకోబడిన పరిశుద్ధులని దేవుడు తన ప్రజలకు గుర్తు చేస్తున్నాడు. వారిని అపవిత్రము చేసే వాటిని, అపవిత్రతను దూరం చేసుకునే బాధ్య వారిపై ఉంది:

“పరిశుద్ధ పట్టణమైన యెరూషలేమా, నీ సుందర వస్త్రములను ధరించుకొనుము ఇకమీదట సున్నతి పొందని వాడొకడైనను అపవిత్రు డొకడైనను నీ లోపలికి రాడు.” యెషయా 52:1

తన ప్రజలకు ఈ మాటలు ఒక ప్రకటనే కాదుగాని, ఇవి వారిపై నిఘా పెట్టుటానికి కూడ. దేవుని పిల్లలుగా వారు, ఘనత, సుందర నీతి వస్త్రములను ధరించుకొని, పరిశుద్ధతతో జీవించాలి. దేవుడు వారికొరకు ఒక అద్భుతమైన అంగీని సిద్ధపరిచాడు. వారు ఈ అంగీని ధరించుకొని, లోకాన్ని జయించి, దేవుని మహిమకు ప్రతిరూపంగా ప్రకాశించాలి.

నేడు నీవు ఏవిధంగా వస్త్రములు ధరించు కున్నావు. అన్యులు నిన్ను చూసినప్పుడు, నిన్ను దేవుని బిడ్డలా గుర్తించారా లేదా వారి చుట్టూ ఉండే వారిలానే చూసారా? నీకు దేవుడు అనుగ్రహించిన ఆ సుందర వస్త్రమును మరియు నీతి వస్త్రమును ధరించావా? ఆయన నీకు నీతి వస్త్రమును అనుగ్రహించాడు. నీవు దానిని ధరించుటానికి గర్వపడు. నీవు ఆయన బిడ్డవని అందరూ గుర్తించేలా జీవించు.

నేను ఒక చివరగా ఒక ఆలోచనను పంచుకోవాలనుకుంటున్నాను. దేవుడు తన ప్రజలకు తన నీతి వస్త్రమును అనుగ్రహించాలనుకుంటున్నాడు. అది ఆయన నీ కొరకు సిద్ధం చేసాడు. దానిని నీ పడకపై ఉంచాడు. అయిన ఈ నూతన వస్త్రము ధరించాలంటే, మొదట నీ పాత మురికి గుడ్డలలను తీసివేయాలి కదా. ఇప్పటికీ శరీర సంబంధమైన మురికి గుడ్డలను నీవు ధరించావని నీవు గుర్తించావా, అలాగుననే, నేడు నీవు దేవుని పిలుపును విన్నావా? నీవు పాపమును ఒప్పుకొని, క్షమించమని వేడుకో?

యెషయా 52:1 లో ఉన్న దేవుని పిలుపును వినడానికి నేడే అనుకూలమైన రోజు – "సుందర వస్త్రమును ధరించుకొనుము''. శరీర సంబంధమైన నీ పాత గుడ్డలను విడిపెట్టు. ఏదో ఒక రోజు ఆ మురికి గుడ్డలను ఆశించి వెనుకకు దిగజారకు. ఈ క్షణమందే దేవుడు నీతో మాట్లాడుతున్నాడు. ఆయన నిన్ను క్షమించి, ఒక నూతన వస్త్రమును ధరింపగోరుచున్నాడు. నీవు గతంలో అవమానకరమైన వస్త్రములతో జీవించిన ఆ క్షణాలతో కూడిన జీవితమును నీవు మరలా జీవించనక్కరలేదు. నీవు ధరించటానికి ఒక

సుందరమైన వస్త్రము ఆయన దగ్గర ఉంది. నీవు దేవుని సొత్తువైతే, మందత్వమునుండి మేల్కొని, నీతి, ఘనత, క్షమాపణ అను సుందర వస్త్రమును దరించుకొనిన పరిశుద్ధడవుగా మార్పు చెందుతావు. ప్రేమగల పరలోకపు తండ్రి అనుగ్రహింపడిన సుందర వస్త్రమును ఒక బహుమానంగా గర్వంతో ధరించుకొనుము.

## ప్రార్థన

ప్రభువైన యేసుక్రీస్తు, మీరు మాకు అనుగ్రహించిన నీతి, ఘనత, క్షమాపణ అను వస్త్రమును ఆగ్రహముతోను, విసుకుతోను, పాపపు ఆత్మతోను చాలా సార్లు ధరించామని ఒప్పుకొంటున్నాను. నా సహోదరులను, నా సహోదరీలను నేను క్షమించకుండా, నీ బిడ్డగా నేను జీవించలేదు. మీకు మాదిరికరంగాను, వెలుగుగాను జీవించనందుకు క్షమించండి. మీరు మమ్ములను నడవమన్న దారిలో, మేము నడచుటకు మాకు నేర్పించండి. మా సమాజమునందు పరిశుద్ధతతో కూడిన వెలుగ జీవించుటకు మమ్ములను మార్చండి. మీరు మాకు అనుగ్రహించిన ఆ సుందర వస్త్రాన్ని ధరించు కోవడానికి సహాయం అనుగ్రహించండి.

# 4

# ధూళి దులుపుకొనుము

“ధూళి దులుపుకొనుము యెరూషలేమా, లేచి కూర్చుండుము...” - యెషయా 52:2ఎ

యెషయా 52:1లో యెషయా ప్రవక్త, దేవుని ప్రజలను విచారకరమైన పద్ధతిలో చిత్రీకరించాడు. ఈ వచనము ఆకరి భాగములో ఆయన ప్రజలను సుందర వస్త్రమును ధరించు కోమని సవాలు చేసాడు. ఇక్కడ రెండవ వచనములో, తమ ధూళి దులుపుకొనమని పిలుపునిచ్చాడు. నేను ఒక ఊహాజనితమైన విషయాన్ని వివరిస్తాను. ఒక బిక్షగాడు మురికి గుడ్డలతో ఒక త్రోవ ప్రక్కన ధూళిలో కూర్చోని ప్రజలు ఇటు అటూ తిరుగుచుండగా వారి కాళ్ళ నుండి ఎగిరే ధూళిని పీలుస్తున్నాడు. ఈ కథ పేదరికాన్ని, నిరాశను, నిస్సహాయతను సూచిస్తుంది.

ఇక్కడ మనము గుర్తించవలసిన విషయము, దేవుని పిల్లలు కూడా ఇలానే ఉన్నారు. ప్రతీ

తరతరాల నుండి దేవుని పిల్లలుగా పిలవబడుటకు ఆయన వారిని ఎన్నుకున్నాడు. వారిని లోకమునకు వెలుగు గాను, సృష్టికర్త యొక్క మహిమను వెల్లడిపరిచేవారిగాను ఆయన వారిని ఎన్నుకున్నాడు. కాని, ఈ వాక్యభాగమును బట్టి చూస్తే, మన సృష్టికర్త మనద్వారా ఎంతవరకు మహిమపర్చ బడుచున్నాడు. ఇది ఎంత విచారింపదగిన విషయం. అన్యులు మార్గమున పోవునప్పుడు, వాళ్ళ పాదాలనుండి ఎగిరిపడే ధూళిని పీల్చుకుంటూ త్రోవ ప్రక్కన కూర్చున్న ఒక బిక్షగాడి వలె దేవుని పిల్లలు మారిపోవటం ఎంత విచారకరం. ఇక్కడ దేవుని పిల్లలు వెలుగుగా లేదా దేవునికి మాదిరిగా గాని లేరు. వారు నిరాశకు, తృణీకరణకు లోనయ్యారు.

వారు దేవుని పిల్లలుగా ప్రకటించుకోవాలంటే, వారు వారున్న దరిద్రతను ఎంతో బాధతో గుర్తుంచుకోవాలి. అన్యులు వారివైపునకు చూసి, వారిని నిందిస్తారు. వారికి ఒక గురి, గమ్యం అనేది లేదు. వారు ధూళిలోనే జీవిస్తూ, ఇతరుల అవసరతల పట్ల ఏ మాత్రం బాధ్యత లేకుండా, వారున్న దరిద్రలోనే జీవించేస్తూ ఉంటారు. వారి చుట్టూ ఉన్న అన్యులు వారిని తృణీకరిస్తూ తక్కువ

చూపు చూస్తారు. వారు దేవుని పరిశుద్ధతతను కోల్పోవుట వలన, పరలోకపు తండ్రి మహిమను వారు ప్రచురపర్చలేరు లేదా దేవుని పిల్లలుగా వారి గుర్తింపును కోల్పోయారు.

వాస్తవానికి, సాతాను కూడా సరిగ్గా పతనాన్ని దేవుని పిల్లలకు రావాలని కోరుకుంటుంది. ఎన్నాళ్ళవరకు అయితే వారు అదే మురికిలో జీవిస్తారో, అన్నాళ్ళ వరకు కూడా సాతను బెంగ పడనవసరం లేదు. సాతానుడు ఎన్నాళ్ళవరకు అయితే వారి కళ్ళకు గ్రుడ్డితనము కలిగిస్తాడో, అన్నాళ్ళవరకు కూడా అది బాధింపబడదు.

కొంతకాలం క్రితం, నేను హజరైన సభలో ఒక బోధకుడు జైలులో ఖైదు చేయబడిన ఒక విశ్వాసి కొరకు వివరించాడు. ఆ ఖైదు ఉన్న గది తాళపు చెవులు తెరవబడ్డాయి, ఎందుంకనగా యేసు క్రీస్తు సిలువలో క్రయధనము చెల్లించినందున, ఆ విశ్వాసి స్వతంత్రుడు. ఆతరువాత, అతను ప్రశ్నలను అడగటం మొదలు పెట్టాడు. ఈ జైలు గదిలో ఉన్న విశ్వాసులు కల్గిఉన్నది ఏమిటి? ఎందుకని చాలామంది విశ్వాసులు, యేసుక్రీస్తు మరణించి వారికొరకు విజయాన్ని అనుగ్రహిం చాడనే అనుభవాన్ని పొందుకోలేదు? దీనికి ఈ

బోధకుడు చెప్పిన కారణమేమనగా, విశ్వాసులు సాతాను చెప్పే అబద్ధాలను నమ్ముతారని, ఇది నీ విధి కనుక నీవు ఈ మురికిలోనుండి బయటకు రాకుండా ఈ జైలు గోడలమధ్యనే ఉండు అని వాడు ఆ తలుపు నొద్ద నిలుచొని అబద్ధాలు చెబుతూ ఉంటాడు. దేవుడు విశ్వాసుల కొరకు చేసిన త్యాగం వారికి కనబడకుండా సాతాను వారి కళ్ళకు గ్రుడ్డితనము కలుగజేస్తాడు.

ధూళిలో కూర్చోని నిట్టూర్చుతూ జీవిస్తున్న ప్రజలకు యెషయా తన కాలంలో బోధించిన దేమనగా: తమ శత్రువైన సాతాను చెప్పే ధూళితో కూడిన బూటకాలను దులుపుకొని లేవండి అని వారిని హెచ్చరించాడు. నేడు అదే హెచ్చరిక మనకు కూడా వర్తిస్తుంది. నీకు అర్హత లేకపోయిన క్రీస్తు నీ కొరకు మరణించాడు. అవును నీవు బలహీనుడవే, కాని దేవుడు నిన్ను నడిపించుటకు, శక్తినిచ్చుటకు నిన్ను తన పరిశుద్ధాత్మతో నింపాడు. అవును నీకు జ్ఞానము కొదువుగా ఉంది, కాని దానిని అడుగువారందరికి ఆయన ధారాళముగా అనుగ్రహించును. నీవు ఇంకనూ అదే ధూళిలోను, మురికిలోను జీవించాలనుకుంటే, క్షమాపనణ అనేది లేదు. యేసుక్రీస్తునందు నీవు జయించు

వానికంటే గొప్పవాడవు (1 యోహాను 4:4; 5:4). నిన్ను ఎన్నుకొన్నవాడే నిన్ను బలపరచును. ఆయన నిన్ను తన బిడ్డగా సర్వ హక్కులతోను, అవకాశాలతోను సృజించాడు.

నిరుత్సాహము అనే మురికి, ధూళి మనలను కిందకు నొక్కి, పైకి లేవకుండా మనలను ఆపజయాలుపాలు చేస్తుంది. కాని దేవుడు నీ కొరకు మరింత మేలును చేయటానికి సిద్ధముగా ఉన్నాడన్న సంగతిని నీవు తెలుసుకోవాలి. *"రాజులైన యాజక సమూహముగాను"* "పరిశుద్ధ జనముగాను" జీవించుటకు ఆయన నిన్ను పిలిచాడు (1 పేతురు 2:9). అందకారంలో నశించు పోవుచున్న ఈ లోకములోని ప్రజల కొరకు ఆయన నిన్ను ఎన్నుకున్నాడు (2 కొరింథీయులకు 5:20). ఒకవేళ నీవు అనర్హుడవు అని అనుకుంటున్నావా, దేవుని పిలుపే నిన్ను బలపరచి, నీకు కావలసిన ప్రతివిధమైన అర్హతను నీకు అనుగ్రహిస్తుంది. ఆయన పేరిట గొప్ప యోగ్యతతో వెళ్ళు.

లేచి బలము ధరించుకొనమని యెషయా ప్రజలను కోరాడు. నేలమీద నుండి లేచి, బోజనపు బల్ల నొద్ద కూర్చోబెట్టడమే దేవుని

పిలుపుకున్న భారము. తండ్రియైన దేవుడు తన ప్రజలకొరకు ఒక స్థానమును సిద్ధం చేసాడు. కాని ఆ స్థానము ఖాళిగానే ఉంది. యెషయా ప్రజలను లేచి వారికేర్పర్చి స్థానములలో కూర్చొమని చెప్పేటప్పుడు, కీర్తనాకారుడు కీర్తనలు 23వ అధ్యాయులో చెప్పిన మాటలను దృష్టిలో పెట్టుకొని చెప్పి ఉండవచ్చును.

*"నా శత్రువుల యెదుట నీవు నాకు భోజనము సిద్ధపరచుదువు నూనెతో నా తల అంటియున్నావు నా గిన్నె నిండి పొర్లుచున్నది. నేను బ్రతుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను."* కీర్తనలు 23:5-6

వారు ఎన్నడునూ ఊహించని రీతిలో అక్కడ బల్లదగ్గర గిన్నె నిండి పొర్లుచున్నది. నిజముగా ఆశీర్వదించబడినవారు మాత్రమే ఈ విందుకు ఆహ్వానింపబడతారు.

*"మరియు అతడు నాతో ఈలాగు చెప్పెను గొఱ్ఱెపిల్ల పెండ్లివిందుకు పిలువబడిన వారు ధన్యులని వ్రాయుము; మరియు ఈ మాటలు దేవుని యథార్థమైన మాటలని నాతో చెప్పెను."* ప్రకటన 19:9

దేవుని బిడ్డలకు విందు బోజనము సిద్ధం చేయబడింది. మనము ఎన్నడూ చూడనటువంటి విందు అది. అక్కడ దేవుని యొక్క పరిశుద్ధాత్మ ఫలములో సంమృద్ధిగా వడ్డించడతాయి. మనము ఆ విందులో పాలుపొందగానే, మనకు నీతి, ఘనత, క్షమాపణ అనే సుందర వస్త్రములు ధరింపచేయబడతాయి. ప్రభువైన యేసు క్రీస్తు మనతో విందులో పాల్గొంటారు.

*"ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తులపు తీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము." –ప్రకటన 3:20*

నేడు నీవు దేవుని సొత్తుగా మారాలనుకుంటే, నీ మురికి ధూళినుండి లేచి నీ స్థానమును పొందుకొనుము. ఆ విందులో తండ్రియైన దేవుడు నీ కొరకు ఒక స్థలమును సిద్ధపరిచి ఉంచాడు. ఉన్నతమైన ఆశీర్వాదము మరియు సహవాసము కొరకు నీకు ఆహ్వానము అనుగ్రహించబడింది. జయము నొందటానికి కావాలసిన బలమును ఆ విందులో నీవు పొందగలవు. నీ జీవితమునకు దేవుడు నీ కొరకు ఏర్పరచిన ప్రణాళికను నీవు

పొందుకుంటావు. ఆ విందు తరువాత నీ ముందున్న పోరాటములో పోరాడుటకు బలము నొందుకుంటావు. నీవు జీవిస్తున్న ఆ మురికి, ధూళిలో నిరీక్షణ లేదు, అదే నీ తలరాతని శత్రువైన సాతాను చెప్పే మాటలను నమ్ముట ఇక మానుకో. నీవు లేచి దేవుడు నీకనుగ్రహించిన ఆ సుందర వస్త్రమును ధరించి ప్రభువైన యేసుని బలమును పొదుకొనుము. విందులో నీకొరకు ఏర్పరచిన స్థానములో కూర్చొనుము.

యెషయా పలికిన మాటలు తర తరాలనుండి నేటికిని మన చెవులలో ప్రతిధ్వనిస్తున్నాయి. దేవుని పిల్లలారా, మీరు మేల్కొనుటకు ఇది సరియైన సమయము. మన ధూళి దులుపుకోనవలిన సమయము ఏదైన ఉందంటే అది ఇప్పుడే. విందు సిద్ధంచేయబడింది అలాగునే, విందులో నీ కొరకు ఒక స్థానము ఏర్పర్చబడింది. కనుకు వచ్చి, విందులో పాల్గొనుము. అత్యున్నతమైన ఆశీర్వాదముల మధ్య విందులో పాల్గొని, బలమును, ధైర్యమును పొందుకొని, ఖైదు చేయబడిన నరకపు తలుపులను విరగగొట్టగలిగే దేవుని సహవాసము పొందుకొనుము. ఇదే మనకు అనుగ్రహింపడిన పిలుపు, ప్రణాళిక. ఇది నీకనుగ్రహించబడిన అవకాశము.

## ప్రార్ధన

ప్రభువైన యేసుక్రీస్తు, పరలోకమందు మీతోపాటు స్థానమును పంచుకొనుటకు, మీ మరణము ద్వారా మీరు నాకనుగ్రహించిన స్థానము కొరకు మీకు వందనములు. నీ కృపాశీర్వాదములను మీరు నా కొరకు విందులో ఏర్పర్చిన స్థానము కొరకు మరియు నా పాపపు మురికి, జీవితమునుండి నన్ను లేపి నందుకు మీకు వందనములు. ప్రభువా, నేను మీరు ఏర్పరచిన విందులో పాల్గొని ఉండకపోయి ఉంటే ఈ లోకము కొరకు నేను ఏమి చేయలేకపోదును. పోరాటములో పోరాడుటకు కావలసిన బలము, జ్ఞానము కొరకై మీకు వందనాలు. మీరు నాకొరకు ఏర్పర్చిన స్థానమును పొందుకొనుటకు నాకు సహాయము చేయండి. విందులో పాల్గొనటానికి కావలసిన అర్హతను పొందు కొనుటను నాకు భోధించండి. నీ సాక్షిగా జీవించుటకు కావలసిన శక్తిని, విందునందు నాకు ఆశీర్వాదమును, బలమును అనుగ్రహించండి. నీ నిబంధన ద్వారా నీకు సాక్షిగా జీవించుటకు నన్ను తప్పక నిలబెట్టడి.

5

# నీ మెడకట్లు విప్పివేసికొనుము

"...చెరపట్టబడిన సీయోను కుమారీ, నీ మెడకట్లు విప్పివేసికొనుము" యెషయా 52:2బి

యెషయా 52:1-2, వాక్య భాగము పరిశీలిస్తుండగా, దేవుని ప్రజలు మరణము అనే గాఢనిద్రలో చిక్కుకొనుట మనము చూస్తాము. లేచి, బలమ తెచ్చుకొని, తమ సుందర వస్త్రములు ధరించుకొనమని దేవుడు వారిని హెచ్చరిస్తున్నాడు. వారు అదే దూళిలో కూర్చున్నప్పుడు వారికొరకు ఏర్పరిచిన స్థానమును పొందుకోమని దేవుడు వారిని పిలుస్తున్నాడు. ఇక ఇక్కడైతే, ఆకరి 2వ వచనములో, నీ మెడకట్లు విప్పివేసుకొనమని దేవుడు వారిని ప్రోత్సహిస్తున్నాడు.

మనము ఇప్పుడు ఈ వాక్య భాగమును పరిశీలన చేద్దాము. దేవుని పిల్లలు బంధకాలలో ఉన్నారు. ఈ బంధకాలు బహుషా పెద్ద తాళ్ళతోను, ఇనుప గొలుసులతో చేయబడినవై వారి మెడను గట్టిగా బిగించాయి. అయితే తనకు ఇష్టం లేకపోయిన

తను బంధీ అయ్యిందని ఈ వచన భాగము చెబుతుంది. తన మెడచుట్టూ బిగుసుకున్న ఇనుమ గొలుసు తనను స్వాతంత్రురాలుగా చేయకుండా ఎవరో తనను బానిసత్వములోనికి నెట్టుచున్నట్లు ఉంది. ఈ సందర్భం నిరాస, నిస్సహాయతలతో కూడినట్లుంది.

"చెరపట్టబడిన సీయోను కుమారి" అనే ఈ పదజాలం యొక్క బావం బాధించడుచున్నట్లుంది. సీయోను లేదా యెరూషలేము ఇశ్రాయలు యొక్క ప్రదాన నగరాలుగా ఉన్నాయి మరియు అవి దేవుడు ఎన్నుకున్న ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఇక్కడ ఇశ్రాయేలు ప్రజలు తన శత్రువుల వలన అవమానించబడి, బంధిగావించ బడినారు. తన మెడచుట్టు ఇనుప సంకెళ్లు బింగించ బడ్డాయి. దేవుడు ఎన్నుకొన్న ప్రజలకు ఇది ఒక పెద్ద అవమానమునకు సూచన. రాజుల రాజైన దేవాది దేవుని కుమార్తే దాని శత్రువు చేత ఇనుప సంకేళ్ళతో బందిగావింపడుటకు ఈడ్చబడింది.

ఈ దుస్థితి దేవుడు తన ప్రజలకు రావలసినది కాదు. తరములకు తన మహిమను వెల్లడించు టకు, దేవుడు తన ప్రజలను లోకమునకు

వెలుగుగా జీవించుటకు వారిని పిలుస్తున్నాడు. ఇది ఇలా జరగవలసి ఉండగా సాతాను ఆమెను చెరపట్టింది. ఆమె పట్టణము ఓడించబడి ఆక్రమించబడింది. ఆమె మందిరము పగలుగొట్టబడింది, కాల్చబడింది మరియు ఆమె సాక్ష్యము అదృశ్యమయింది.

ఇదంతా ఆమె తన స్వనాసనమునకు చేసుకున్న పనులే ఇక్కడ అత్యంత కలత చెందవలసిన విషయంగా ఉంది. పరిశుద్ధతతో జీవించుటకు బదులు ఆమె భక్తిహీనతతో జీవించింది. ఆమె ఇశ్రాయేలు దేవునికి దూరమై, లోకస్తులవలె జీవించటానికి తపన పడింది. శత్రువు తనను బంధించుటకు వీలుగా తనమెడను ఇచ్చివేసింది, సరిగ్గా ఇదే ఆమె చేసిన పొరపాటు.

ఈ పొరపాటును బట్టి పలుమార్లు ఆమె హెచ్చరించబడింది. ఒకరి తరువాత మరొక ప్రవక్తను పంపుచూనే వచ్చాడు కాని ఆమె దేవుని మాటను తిరస్కరించింది. ఆమె తన ఇష్టాను సారంగా జీవించాలనుకుంది. లోకానికి మాదిరకరంగా జీవించటానికి ఆశక్తిని కనుపరచ లేదు. దేవునికి ప్రతినిధిగా నుండుటకు వచ్చిన దేవుని పిలుపును తృణీకరించింది.

లోకానుశారంగా జీవించాటానికి తీసుకున్న నిర్ణయయం వలన ఇప్పుడు మూల్యం చెల్లిస్తుంది.

నిరాశ, నిష్పృహ అనేటివి "విప్పి వేసి కొనుము" అనే మాటలు సరిపాటివే. కాని ఈ మాటలలో ఒక ఆశ్చర్యం దాగిఉంది. ఇనుప బందకాలతో బందింపబడిన వారిని, మీ బంధకాలను తెంచ్చుంకోండని దేవుడు చెబుచున్నాడు. ఇది ఏవిధముగా సాధ్యము. అవును వారి దేవుడు సర్వశక్తివంతుడైన ఇశ్రాయేలీయుల దేవుడు కాబట్టే ఇది సాధ్యము. ఆయనే ఈలోకమంతటికి సృష్టకర్త.

దేవుని ప్రజలు ఆయన నుండి దిగజారి పోవు చున్నారని మీరు చెప్పచ్చు. అవును అది నిజమే, కాని ఇశ్రాయేలీయుల దేవుడు నమ్మదగిన వాడును, క్షమించువాడును. ఆయన తన ప్రజలను ఎంతమాత్రము త్రోసివేయడు. ఆయనకు వారు అవిధేయులయినప్పటికీ, ఇప్పటికి వారు ఆయన బిడ్డలే, ఆయన ప్రేమ ఎన్నటికి మారని ప్రేమ.

"కట్లు విప్పుకొనుము" అను మాటలు ఇప్పటికీ దేవుడు తన ప్రజలకు ఒక అవకాశము

ఇస్తున్నాడనే చెబుతున్నాయి, ఈ సంకెళ్ళు ఇక ఎంతమాత్రము ఉండవు. వారిని బంధించమని వారు శత్రుమును కోరినప్పటికీ, వాడి బంధకాల నుండి తప్పించుకోగలరు. ఎంతుకంటే విజయం వారి వైపున ఉంది. వారిపై శత్రువుకి అంతిమ శక్తి లేదు. దేవుడు అనుగ్రహించిన శక్తిని బట్టి వారు తమ మెడకున్న బంధకాలను తెంచుకొని స్వతంత్ర నొందగలరు.

ఇశ్రాయేలీయులకు సత్యమైనది మనకు కూడా సత్యమనునది ఏమిటి. శత్రువు వలలో చిక్కుకొనినా కూడా, యేసు క్రీస్తు రక్షణ ద్వారా మనము విడిపించబడతామని చాలా మంది బోధించటం మనము చూసాము. యౌవనులు తీరుగుబాటు జీవితంలో ప్రతిగటించడం మనము చూసాము. వారు కూడా శత్రువు బంధకాలలో బంధించబడినవారే.

పాపములోనే జీవిస్తున్నప్పటికీ, ఇంకను క్రమము తప్పకుండా సంఘానికి వెళ్లేవారి కొరకు విన్నాము. రహస్యమైన అలవాట్లతోను, రహస్యమైన పాపాలతో మనము జీవిస్తూనే ఉంటాము. మరికొందరైతే, ఇతరులను క్షమించలేనటువంటి అతి కోపపు జీవితంతో

చాలామంది చిక్కుకుపోయి ఉన్నారు. మరికొందరు అబద్ధ బోధలలోను, మూఢ ఆచారాలలోను చిక్కుకుపోయి జీవిస్తున్నారు. పలుమార్లు మనము అబద్ధములతో జీవిస్తూ ఉంటాము. అనేక సంకెళ్ళతో మనము బంధించబడియున్నాము. నేటికీ మనము విశ్వాసులమైనప్పటికి ఇంటువంటి శత్రు సమూహమలతో మనము బందిగావించబడి యున్నాము. యెషయా ప్రవక్త మనతో మరొకసారి మాట్లాడుచున్నాడు. "చెరపట్టబడిన సీయోను కుమారీ, నీ మెడకట్టు విప్పివేసికొనుము".

నేడు ఈ మాటలు ఏవిధమైన నిరీక్షణ నిస్తాయి. విశ్వాసులైన మనకి ఓడిపోయే జీవితాలు ఉండాకూడదు. సిలువ నొద్ద శత్రువు ఓడించ బడ్డాడు. ఆత్మీయంగా మరణించే పరిస్థితినుండి పునరుద్ధానపు శక్తి మనలను పునరుద్ధించగలదు. ప్రభువునందు మనకు కలగు శక్తితో మనము పైకి లేవగలము. దేవుడు మనతో ఉండగా, శత్రువు మనలను బంధించలేదు.

మీకు విజయం రాకూడదని శత్రువు కోరు కుంటాడు. మీపై సాతానుకి సంపూర్ణ నిత్రణ ఉందని అతడు కోరకుంటాడు, కాని మీరు మీ హృదయంలో వేరేలా భావిస్తారు. ఎందుకనగా,

యేసు ప్రభవు నందు మీరు విజేతలై ఉన్నారు. మీరు ఇంకనూ పాపములోనే జీవించాలనేది ఆయన ఉద్ధేశ్యము కాదు. అలాగునే, మీరు సాతాను బంధకాలలోనే ఉండాలనేది, ఆయన ఉద్ధేశ్యము అంతకంటే కాదు.

ఇక జరిగింది చాలు. ఈ లోకములో శత్రువు అనేకమార్లు విజయాన్ని పొందాడు. కనకు, ఇక మనము మత్తు నుండి మేల్కొందాం. ఆయన మనకు అనుగ్రహించిన బలమును ధరించు కొందాం. నీతి, ఘనత, క్షమాపణ అనే సుందర వస్త్రాన్ని ధరించుకుందాం. మురికి ధూలి నుండి లేచి, రాజులకు రాజైన ఆ దేవాది దేవుడు మనకు అనుగ్రహించిన అధికార, గౌరవ స్థానాన్ని పొందుకొనే సమయం ఇది. నీ మెడకు ఉచ్చును వేసి, ఇక ఎన్నడునూ నిన్ను బంధించటానికి సాతానుకు అధికారం ఇవ్వను అని, నేడే ఒక నిర్ణయం తీసుకొనుము. "నేను ఈ సంకెళ్ళను తెంపాను" అని చెప్పేరోజు ఇది. ఇకపై నేను సాతాను బంధకాలను సహించను. ఇది నేను ప్రభును అంగీకరించే రోజు. సాతాను బంధకాలను తెంపికొని, దేవుని సేవించి, నాలో ఆయనను సంపూర్ణంగా అనుభవించే రోజు ఇది.

## ప్రార్థన

ప్రభువ దేవా, మా పాపపు బంధకాలను తెంచి, మూల్యమును చెల్లించుటకొరకు మీ కుమారుడుని మాకొరకు పంపినందుకు మీకు వందనాలు. నా మెడ చుట్టూ సాతాను వేసిన బంధకాలను నీ శక్తితో తెంపి నీయందు జీవించుటకు నీ కుమారుడు చేసిన కార్యమును బట్టి మీకు వందనాలు. అలాగుననే, నీ చిత్తప్రకారముగా జీవించుటకు, అధికారం నొందుటకు నీ పరిశు ద్ధాత్మతో నన్ను నింపినందుకు మీకు వందనాలు. ఆయన మాకనుగ్రహించిన శక్తినందు నడుచుటకు, ఆయనలో మేము మరింత అనుభవు నొదుటకు మాకు కృప చూపండి. పాపపు బంధకాలలో మరళా పడకుండుటకు మాకు సహాయమును అనుగ్రహించండి. నా జీవితంలో ఇంక అధిగమించవసిన పాపములను గుర్తించి మారుమనస్సు నొందుటకు సహాయం చేయండి. ఆ పాపపు బంధకాలను కూడా తెంచి, విడుధలనొందుటకు మాకు సహాయం చేయండి. నా జీవితంలో కలుగబోయే ప్రతి విధమైన పాపపు బంధకాలనుండి నేను విడిపించబడుటకు నాకు శక్తిని అనుగ్రహించండి.

# నా త్రోవకు వెలుగు
# పుస్తక పంపిణి

నా త్రోవకు వెలుగు పుస్తక పంపిణి అనేది ఆసియా, లాటిన్ అమెరికా మరియు ఆఫ్రికాలోని అవసరంలో ఉన్న సువార్త పనివారికి చేరే పుస్తక రచన మరియు పంపిణి పరిచర్య. అభివృద్ధి చెందుతున్న దేవాలలో చాలామంది సువార్త పనివారికి బైబిల్ శిక్షణ పొదుటకు లేదా వారి పరచర్యలకొరకు మరియు వారి వ్యక్తిగత ప్రోత్సాహానికి కొనటానికి అవసరమగు బైబిలు అధ్యయన వనరులు లేవు. ఎఫ్. వెనె. మాక్ లియోడ్ ప్రపంచ వ్యాప్తంగా సువార్త పనివారికి, అవసరతలో ఉన్న సేవకులకు, ఉచితంగా పంచుటకు గాని, ధరకు అమ్ముటను గురిని కలిగి, యాక్సన్ ఇంటర్నేషనల్ పరిచర్యలతో పని చేస్తూ పుస్తకములను రచించుచున్నారు.

నేటికి ఈయన రచించిన పుస్తకములు అరువది పైన దేశాలలో విశ్వాసుల ప్రోత్సాహములోను, సువార్త పనిలోను, బైబిలు పాఠశాలలోను,

సంఘములలోను ఉపయోగించబడుతున్నాయి. ఈ శ్రేణిలోని పుస్తకాలు ఇప్పుడు అనేక భాషలలోకి అనువదించబడ్డాయి. వీలైనంత ఎక్కువ మంది విశ్వాసులకు వాటిని అందబాటులో ఉంచడమే మా లక్ష్యం.

ఎల్‌టిఎంపి యొక్క పరిచర్య విశ్వాస మూలమైన పరిచర్యగా పనిచేస్తూ, పుస్తకాలను పంపిణీ చేయడానికి అవసరమైన వనరుల కోసం మేము ప్రభునందు విశ్వసిస్తున్నాము. ప్రపంచవ్యాప్తంగా విశ్వాసులను ప్రోత్సహించడం మరియు బలోపేతం చేయడమే మా లక్ష్యం. ఈ పుస్తకాల అనువాడం మరియు మరింత పంపిణీ కొరకు ప్రభువు ద్వారములు తెరవాలని మీరు ప్రార్థిస్థారా? నా త్రోవకు వెలుకు పుస్తక పంపిణి గురించి మరింత సమాచారం కొరకు www.lighttomypath.ca వద్ద మా వెబ్‌సైట్‌ను సందర్శించండి.